**పత్రికాప్రకటన** **కాకినాడ, జూలై 8, 2019.**

జిల్లాలో 5.81 లక్షల మందికి 139 కోట్ల మేర ఆర్థిక సహాయం.

అర్హులైన వారందరికీ పింఛన్లు.

-- జిల్లా కలక్టర్ డి.మురళీధర్ రెడ్డి.

జిల్లాలో అర్హులైన వారందరికీ పింఛన్లు మంజూరు చేస్తారని జిల్లా కలక్టర్ డి.మురళీధర్ రెడ్డి తెలిపారు. సోమవారంనాడు డా.వై.యస్.ఆర్.జయంతి సందర్భంగా కాకినాడ దుమ్ములపేటలోని ఎ.యం.జి. ఉన్నత పాఠశాలలో జరిగిన పెంచిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో కలక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం పెంచిన పింఛన్ల ప్రకారం ప్రతీ నెల 5.81 లక్షల పింఛనుదారులకు 139 కోట్ల మేర ఆర్థిక సహాయం అందిస్తున్నామని, ఇంకా పింఛన్ల మంజూరు కోసం దరఖాస్తులు స్పందనలో అందిస్తున్నారని, ఈ దరఖాస్తులను అర్హులైన వారికి రాష్ట్ర ప్రభుత్వం సూచనల మేరకు పింఛన్లు మంజూరు చేస్తారని అన్నారు . రాష్ట్రంలో త్వరలో పట్టణ ప్రాంతాల్లో వార్డు వాలంటీర్ల నియామకం జరుగుతుందని, ఈ వాలంటీర్లు ప్రతీ 50 కుటుంబాలకు చెందిన రేషన్, పింఛన్ పంపిణీ మరియు స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కాకినాడ సిటీ శాసన సభ్యులు ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి రాష్ట ప్రభుత్వం ప్రజలకు చేసిన వాగ్దానం ప్రకారం పింఛన్లను దశల వారీగా 3 వేలకు పెంచనున్నారని, ఈ సంవత్సరం రూ.2250/- అందజేస్తున్నారని అన్నారు. కాకినాడ నగరంలో గృహ నిర్మాణం కోసం 10 వేల మంది లబ్దిదారులకు ప్రయోజనం కలగించే పథకం అమలుకు జిల్లా కలక్టర్ తో చర్చించానని,ఈ పథకం అమలుకు భూ సేకరణ కూడా చేపట్టాలని కలక్టర్ ను కోరానన్నారు. రాష్ట్రంలో అవినీతి లేని పరిపాలన అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని, రేషన్, పింఛన్ పంపిణీలో ఏమైనా అవకతవకలు వుంటే వెంటనే తమ దృష్టికి, అధికారుల దృష్టికి తీసుకుని రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నగర మేయర్ సుంకర పావని మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకుంటామని అన్నారు. మున్సిపల్ కమీషనర్ కె.రమేష్ మాట్లాడుతూ నగరంలో 24,950 పింఛనుదారులకు 6.19 కోట్ల మేర ప్రతి నెల పింఛన్ల కోసం అందిస్తున్నామని అన్నారు . అంతకు ముందు డా.వై.యస్.రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి కలక్టర్, మేయర్, ఎం.ఎల్.ఏ. ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పూలమూలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ కమీషనర్ సిహెచ్.నాగ నరసింహారావు, డిప్యూటీ కమీషనర్ రమేష్ కుమార్, 10,11,12,13 వార్డుల కార్పొరేటర్లు మెసో దానమ్మ, గద్దెపల్లి దానమ్మ, తుమ్మల సునీత, వమ్మి బాలాజీ తదితరులు పాల్గొన్నారు.